---

పల్లవి:చిన్ని చిన్ని ఈ పువ్వులు చూసి జాబిలి నవ్వింది సిరి వెన్నెల జల్లింది
పువ్వు పువ్వునా నవ్వులు చూసి పున్నమి వచ్చింది పులకింతలు తెచ్చింది
ఆ తుంటరి కోపం తొలి పొద్దు ఆ ఇద్దరి రూపం కనులకు ముద్దు
అల్లరి హద్దు గొడవల పద్దు ముద్దులకే ముద్దు

చిన్ని చిన్ని ఈ పువ్వులు చూసి జాబిలి నవ్వింది సిరి వెన్నెల జల్లింది
ఏ బ్రహ్మ రాసాడో పాశాలిలా మారాయి స్నేహాలుగా
ఏ జన్మలో రక్త బంధాలిలా ఈ రెండు దీపాలుగా
ఏ రెండు కళ్ళల్లో చూపొక్కటై మా పొద్దు తెల్లారగా
ఏ గుండెలో చోటు దక్కిందిలా ఏ తోడు కానంతగా
రాలేటి ఏ పూల రంగులో ముంగిళ్ళలో ముగ్గుగా
రొషాల ఈ లేత బుగ్గలో రోజాలు పూయించగా ఆ బంధం అనుబంధం మాదె కదా

చిన్ని చిన్ని ఈ పువ్వులు చూసి జాబిలి నవ్విందిసిరి వెన్నెల జల్లింది
ఆ చెమ్మచెక్కల్లో చెలిమే ఇలా మారింది పంతాలుగా
ఈ గూడ దిక్కుల్లో ఉడుకే ఇలా సాగింది పందాలుగా
ఆ మూతి విరుపుల్లో మురిపాలిలా పొంగాయిలే పోరులా
ఈ తిట్టి పోతల్లో అర్థాలనే వెలిగించుకో వీలుగా
కారాల మిరియాల దంపుడే కవ్వింత పుట్టించగా
కల్యాణ తాంబూలమెప్పుడో కలలన్ని పండించగా
ఆ అందం ఆనందం మాది కదా ||పల్లవి||
చిన్ని చిన్ని ఈ పువ్వులు చూసి జాబిలి నవ్వింది సిరి వెన్నెల జల్లింది



Contributed By: Siva Ramakrishna K